



# BNS
BHARAT NEWS SPECTRUM
## ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్






సంపుటి - 01 సంచిక -71 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 16-03-2026 సోమవారం పేజీలు : 6

# విపక్షాల కోటల్లో మోదీ గర్జన



2 లో

## □ బెంగాల్, అస్సాంలలో ఎన్నికల శంఖారావం!

### అభివృద్ధికి అడ్డంకిగా మారిన ఇండియా కూటమి.. బెంగాల్‌లో మార్పు తథ్యం: ప్రధాని

కోల్‌కతా/ గువహటి, మార్చి 15 (బిఎన్ఎస్): లోక్‌సభ ఎన్నికల వేళ రాజకీయ సందడి పతాక స్థాయికి చేరింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు భారీ బహిరంగ సభల్లో పాల్గొని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బెంగాల్‌లో టీఎంసీ ప్రభుత్వం అవినీతికి నిలయంగా మారిందని, అస్సాంలో శాంతి, భద్రతలను బీజేపీ ప్రభుత్వం పునరుద్ధరించిందని మోదీ స్పష్టం చేశారు.

బెంగాల్‌లో టీఎంసీ అరాచకాలకు కాలం చెల్లింది!

పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్‌లో జరిగిన బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై నిప్పులు చెరిగారు. "బెంగాల్‌లో టీఎంసీ అంటే 'తుష్టీకరణ, మాఫియా, కరెప్షన్' (TMC - Appeasement, Mafia, Corruption)" అని కొత్త అర్థం చెప్పారు.

సందేశ్‌ఖాలీ ఉదంతం: సందేశ్‌ఖాలీలో మహిళలపై జరిగిన అకృత్యాల పట్ల యావత్ దేశం ఆగ్రహంతో ఉందని, దోషులను కాపాడుతున్న టీఎంసీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

కేంద్ర పథకాల అడ్డగింత: కేంద్రం అమలు చేస్తున్న పేదల సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని, బెంగాల్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని పిలుపునిచ్చారు.

అస్సాంలో వికాసమే మంత్రం

అస్సాంలో పర్యటించిన ప్రధాని, అక్కడ పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. గత ప్రభుత్వాల హయాంలో అస్సాం అంటే అల్లర్లు, హింసకు చిరునామాగా ఉండేదని, నేడు బీజేపీ హయాంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు.

## మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ కలకలం

□ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలకు పాజిటివ్!

□మెరుపు దాడి చేసిన ఈగల్ టీమ్.. గన్ ఫైర్ ప్రకంపనలు

హైదరాబాద్, మార్చి 15 (బిఎన్ఎస్) : నగర శివారులోని మొయినాబాద్ అజీజ్‌నగర్ పరిధిలో గల ఒక ఫామ్‌హౌస్‌లో శనివారం అర్ధరాత్రి జరిగిన డ్రగ్స్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (ఈగల్ టీమ్) నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో రాజకీయ, పారిశ్రామిక ప్రముఖుల అసలు రంగు బయటపడింది.



2 లో

## టీడీపీ అంటే 'తెలుగు డ్రగ్స్ పార్టీ'

□ వైసీపీ నేతల విమర్శల వర్షం

□ఎంపీ పుట్టా మహేష్‌ను వెంటనే బహిష్కరించాలి: కాకాణి, కన్నబాబు డిమాండ్




2 లో

## విశాఖకు 'సెమీ రింగ్ రోడ్డు'

: ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం!

• పట్టణ గృహనిర్మాణ రీజనల్ వర్క్ షాప్‌లో మంత్రి నారాయణ వెల్లడి

విశాఖపట్నం, మార్చి 15 (బిఎన్ఎస్): భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విశాఖపట్నం నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. ఆదివారం విశాఖలో హడ్కో (HUDCO) ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ గృహనిర్మాణ రీజనల్ వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



2 లో

## అసెంబ్లీ సమావేశాలు షురూ.. !!

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశాలు ఉదయం 11.45 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఈ సారి అసెంబ్లీకి కొత్త గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలిసారి రావడం విశేషం. గవర్నర్ ప్రసంగంతో ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి. పదిరోజుల పాటు సమావేశాలను నిర్వహించాలనే యోచనలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉంది. సభ ప్రాంగణంలో నేడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అయితే ఈ విగ్రహ రూపాన్ని బీఆర్ఎస్ నేతలు వ్యతిరేకిస్తున్నారు.

సభలో చర్చించే అంశాలివే..

అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశాలను చర్చించడానికి తెలంగాణ సర్కార్ సిద్ధమైంది.

2 లో



## మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

: సీఎం రేవంత్ రెడ్డి



2 లో

హైదరాబాద్ (బిఎన్ఎస్): అన్ని మతాలకు చెందినవారు కలిసికట్టుగా సోదరభావంతో ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించుకుందామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రంజాన్ ఇఫ్తార్ విందు సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి సాధ్యమైనంత మేరకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. "రంజాన్ మాసం ఒక పండుగ మాత్రమే కాదు.

## తమిళనాట పొత్తుల 'తలైవా'

□ బీజేపీ కూటమిలోకి విజయ్ పార్టీ?

□హీరో విజయ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఆఫర్.. మారుతున్న రాజకీయ సమీకరణాలు!

చెన్నై, మార్చి 15 (బిఎన్ఎస్):తమిళనాడు రాజకీయ యవనికపై పెను మార్పులు సంభవించబోతున్నాయా? అంటే అవుననే అంటున్నాయి తాజా పరిణామాలు. ద్రవిడ రాజకీయాల కోటను బద్దలు కొట్టడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ), అగ్ర నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే ) తో చేతులు కలిపేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి.




2 లో

## అత్తాపూర్‌లో 'హైడ్రా' భారీ ఆపరేషన్

: రూ. 500 కోట్ల విలువైన భూమి రక్షణ!

రామ్ బాగ్ చెరువు ఆక్రమణల తొలగింపు..

కమిషనర్ రంగనాథ్‌కు ప్రజల నీరాజనాలు




2 లో

## గ్యాస్ 'మంట'

: తెలుగు రాష్ట్రాల్లో సిలిండర్ల కొరత!

□ హోటళ్లు, హాస్టళ్లలో నిలిచిన సరఫరా..

□ప్రత్యామ్నాయాల వేటలో జనం

హైదరాబాద్/విజయవాడ, మార్చి 15 (బిఎన్ఎస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో వంట గ్యాస్ కొరత సామాన్యుడిని బెంబేలెత్తిస్తోంది. గత కొద్ది రోజులుగా గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన అంతరాయం ఇప్పుడు తీవ్ర రూపం దాల్చింది. ముఖ్యంగా కమర్షియల్ (వాణిజ్య) గ్యాస్ సిలిండర్ల లభ్యత గణనీయంగా తగ్గిపోవడంతో హోటళ్లు, హాస్టళ్లు మరియు క్యాంటీన్ల నిర్వహణ భారంగా మారింది. ఈ ప్రభావం పరోక్షంగా సామాన్య ప్రజల జేబులకు చిల్లు పెడుతోంది.



2 లో

# విపక్షాల కోటల్లో మోదీ గర్జన

## : బెంగాల్, అస్సాంలలో ఎన్నికల శంఖారావం!

మొదటి పేజీ తరువాయి

ఈశాన్య భారతంపై దృష్టి: ఈశాన్య రాష్ట్రాలను భారతదేశ అభివృద్ధి ఇంజిన్లుగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ హయాంలో ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారని, తమ ప్రభుత్వం ఇక్కడి సంస్కృతికి, వారసత్వానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు.

ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు
"ఇండియా కూటమి నాయకులకు దేశం గురించి చింత లేదు, కేవలం తమ వారసులను కాపాడుకోవడమే వారి ధ్యేయం. అక్రమ సంపాదన, వారసత్వ రాజకీయాలే వారి ఎజెండా" అని మోదీ ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికలు వికసిత భారత్ నిర్మాణానికి పునాది అని, దేశం మళ్లీ బీజేపీకే పట్టం కట్టబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

హైలైట్స్:
అభివృద్ధి: బెంగాల్‌లో రూ. 15,000 కోట్ల విలువైన రైల్వే, విద్యుత్ ప్రాజెక్టుల ప్రారంభం.

భద్రత: అస్సాంలో ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గి, యువత ప్రధాన స్రవంతిలోకి వస్తున్న తీరుపై ప్రశంసలు.

నినాదం: సభల్లో 'అబ్ కీ బార్.. 400 పార్' అంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన మోదీ.

ప్రధాని పర్యటనతో ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. విపక్షాల విమర్శలకు మోదీ తనదైన శైలిలో సమాధానమిస్తూ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు.

# మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

విలువలను గుర్తుచేసే పవిత్ర మాసం. నెల రోజులపాటు ఆత్మశుద్ధితో పరులకు సహకారం అందిస్తూ అందరితో సత్సంబంధాలను కొనసాగించడమే రంజాన్ మాసం పవిత్రత" అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.



ఈ ఇఫ్తార్ విందులో మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు, మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


"రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ కి మంత్రి పదవి, షబ్బీర్ అలీ కి సలహాదారుగా, క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు, బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీగా ఉద్యోగ కల్పించడమే కాకుండా 2 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించాం. 8 మంది మైనారిటీ నాయకులను వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమించాం.. " అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

ఈ రంజాన్ పండుగ ప్రజల్లో సఖ్యత, సోదరభావం తీసుకొచ్చి హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు అందరూ మత సామరస్యంతో రాష్ట్ర అభివృద్ధి ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ప్రతి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో మైనారిటీలకు సింహ భాగమిచ్చి ముందుకు నడిపిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లలో మైనారిటీలకు అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు.

"ఈ ప్రభుత్వం మనందరిదీ. నేను మీ సోదరుడిని. మనమందరం కలిసి తెలంగాణ, హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. అందరం కలిసి కష్టపడితేనే ఈ రాష్ట్రం, దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో మీ అందరి సహకారం కావాలి" అని కోరారు.

# అత్తాపూర్‌లో 'హైడ్రా' భారీ ఆపరేషన్

హైదరాబాద్, మార్చి 15 (బిఎన్ఎస్): భాగ్యనగరంలోని ఆక్రమణదారుల గుండెల్లో నిద్రపోతున్న హైడ్రా మరో భారీ విజయాన్ని నమోదు చేసింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని అత్తాపూర్ రామ్ బాగ్ దగ్గర అత్యంత విలువైన ప్రభుత్వ భూములను అక్రమార్కుల కోరల నుంచి విముక్తి చేసింది. సుమారు రూ. 500 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి, అక్కడ వెలిసిన అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది.




అర్ధరాత్రి నుంచే సన్నాహాలు.. తెల్లవారుజామున మెరుపు దాడి
గత కొంతకాలంగా రామ్ బాగ్ చెరువు శిఖం భూములను, బఫర్ జోన్లను కొందరు బడా రాజకీయ నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి భారీ షెడ్లు, ప్రహరీ గోడలు నిర్మించారు. వీటిపై పక్కా సమాచారం సేకరించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఆదివారం తెల్లవారుజామునే జేసీబీలతో రంగంలోకి దిగారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా బలగాలను మోహరించి, గంటల వ్యవధిలోనే ఆక్రమణలను తొలగించారు.

**పేద ప్రజల హర్షాతిరేకాలు.. కమిషనర్‌కు అభినందనలు**
ఈ ఆపరేషన్ పట్ల స్థానిక పేద ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. అక్రమార్కులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి సామాన్యులకు ఇబ్బంది కలిగిస్తున్నారని, ఇప్పుడు హైడ్రా చర్యలతో తమకు ఊరట లభించిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. కమిషనర్ రంగనాథ్ ఫోటోలకు పూలమాలలు వేసి, నినాదాలు చేస్తూ అభినందనలు తెలిపారు. "డబ్బున్న వారు, రాజకీయ పలుకుబడి ఉన్నవారు చెరువులను మింగేస్తుంటే చూస్తూ ఊరుకోకుండా, ధైర్యంగా అడుగు వేసిన రంగనాథ్ గారు నిజమైన హీరో" అని స్థానికులు కొనియాడారు.

**కీలక అంశాలు:**
విలువ: బహిరంగ మార్కెట్‌లో ఈ భూమి విలువ గజం లక్షల్లో పలుకుతోంది. మొత్తం 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమి విలువ దాదాపు రూ. 500 కోట్లు ఉంటుందని అంచనా.
హెచ్చరిక: చెరువులు, కుంటలు, ప్రభుత్వ పార్కు స్థలాలను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని అధికారులు హెచ్చరించారు.
ఫెన్సింగ్: ఆక్రమణలు తొలగించిన వెంటనే ఆ భూమి చుట్టూ కంచె వేసి, 'ఇది ప్రభుత్వ భూమి' అని బోర్డులను ఏర్పాటు చేశారు.
నగరంలోని ప్రతి అంగుళం ప్రభుత్వ భూమిని కాపాడటమే తమ లక్ష్యమని, ముమ్ముందు ఈ దాడులు మరింత ఉధృతం చేస్తామని హైడ్రా వర్గాలు స్పష్టం చేశాయి.

# మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ కలకలం

మొదటి పేజీ తరువాయి

ఎవరెవరికి పాజిటివ్?
ఈ దాడిలో పట్టుబడిన వారికి నిర్వహించిన రక్త పరీక్షల్లో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. మొత్తం ఆరుగురికి డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది:

పుట్టా మహేష్ కుమార్ యాదవ్: ఏలూరు (ఏపీ) టీడీపీ ఎంపీ. (తొలుత యూరిన్ టెస్టులో నీళ్లు కలిపి తప్పించుకోవాలని చూసినా, బ్లడ్ టెస్టులో కొకైన్ వాడినట్లు తేలింది).

పైలట్ రోహిత్ రెడ్డి: మాజీ ఎమ్మెల్యే (బీఆర్ఎస్).

ఇతర నిందితులు: రితేష్ రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, మరియు అర్జున్ రెడ్డి.

పవర్ ఫుల్ ఆఫీసర్ గిరిధర్ నేతృత్వంలో..
ఈ ఆపరేషన్‌ను అత్యంత సాహసోపేతంగా నిర్వహించిన ఈగల్ టీమ్ ఎస్పీ గిరిధర్ ఇప్పుడు వార్తల్లో నిలిచారు. పక్కా సమాచారంతో దాడులు చేసిన ఆయన, నిందితులు ఎంతటి వారైనా సరే చట్టం ముందు సమానమేనని స్పష్టం చేశారు. పోలీసులు ఫామ్‌హౌస్‌లోకి ప్రవేశించే సమయంలో కాల్పుల శబ్దం వినిపించడం గమనార్హం. నమిత్ అనే వ్యక్తి వద్ద ఉన్న రివాల్వర్‌ను పోలీసులు సీజ్ చేశారు.

"తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే మా లక్ష్యం. ఎవరెన్ని కుట్రలు చేసినా, శాస్త్రీయ ఆధారాలతో నిందితులను పట్టుకుంటాం."
--- ఎస్పీ గిరిధర్, ఈగల్ టీమ్

కీలక అంశాలు:
డ్రగ్స్ మూలాలు: ఈ పార్టీ కోసం కొకైన్ వంటి మత్తు పదార్థాలను సిమ్లా నుండి తెప్పించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

హైప్రొఫైల్ నెట్‌వర్క్: పార్టీలో ఒక మహిళతో సహా మొత్తం 11 మంది పాల్గొన్నారు. వీరిలో బెంగళూరుకు చెందిన ప్రముఖ న్యాయవాదులు, వ్యాపారవేత్తలు ఉన్నారు.

గన్ కల్చర్: పార్టీలో తుపాకీ కాల్పులు జరగడంపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

ప్రస్తుతం నిందితులందరిపై చీటింగ్/ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, మొయినాబాద్ పోలీసులకు అప్పగించారు. ఈ ఉదంతం తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది.

# టీడీపీ అంటే 'తెలుగు డ్రగ్స్ పార్టీ'




హైదరాబాద్, మార్చి 15 (బిఎన్ఎస్): హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ ఉదంతంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, కురసాల కన్నబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీడీపీ తీరుపై నిప్పులు చెరిగారు.

నీతులు చెప్పే బాబు.. ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు?
వైసీపీ నేత కురసాల కన్నబాబు మాట్లాడుతూ, టీడీపీ పేరును "తెలుగు డ్రగ్స్ పార్టీ" గా మార్చుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. "నాడు గంజాయి, డ్రగ్స్ అంటూ మా ప్రభుత్వంపై బురద చల్లిన చంద్రబాబు, ఇప్పుడు తన సొంత పార్టీ ఎంపీ డ్రగ్స్ తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికితే ఎందుకు నోరు విప్పడం లేదు?" అని నిలదీశారు. లోకేష్ తన పాదయాత్రలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అని ప్రచారం చేసి, ఇప్పుడు తన సొంత మనుషులే కొకైన్ కొడుతుంటే చూస్తూ ఊరుకుంటున్నారని విమర్శించారు.

మామ యనమల, తండ్రి పుట్టా సుధాకర్.. అందరూ మౌనమేనా?
మరో నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు డ్రగ్స్ పాజిటివ్ అని తేలడం సిగ్గుచేటన్నారు. "పుట్టా మహేష్ మామ యనమల రామకృష్ణుడు నీతులు చెబుతుంటారు, తండ్రి పుట్టా సుధాకర్ యాదవ్ టీటీడీ ఛైర్మన్‌గా పనిచేశారు. భక్తి, విలువలు ఉన్న కుటుంబం అని చెప్పుకునే వారు, ఈ డ్రగ్స్ వ్యవహారానికి ఏం సమాధానం చెబుతారు?" అని ప్రశ్నించారు. తక్షణమే మహేష్‌ను ఎంపీ పదవికి రాజీనామా చేయించాలని, పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.
శక్తివంతమైన ఆఫీసర్ గిరిధర్ ఆపరేషన్
ఈ ఆపరేషన్ నిర్వహించిన ఈగల్ టీమ్ ఎస్పీ గిరిధర్ ఒక పవర్ ఫుల్ ఆఫీసర్ అని, ఆయన రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితుల అసలు రంగు బయటపెట్టారని వైసీపీ నేతలు ప్రశంసించారు. రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతిని ప్రోత్సహిస్తున్న టీడీపీ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తాము పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# విశాఖకు 'సెమీ రింగ్ రోడ్డు'

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నగరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు 'సెమీ రింగ్ రోడ్డు' నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు.



**రాంభిల్లీ నుంచి భోగాపురం వరకు..**
విశాఖ భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా పూర్తిస్థాయి రింగ్ రోడ్డు సాధ్యం కాదని, అందుకే రాంభిల్లీ నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు ఈ సెమీ రింగ్ రోడ్డును నిర్మిస్తామని మంత్రి వివరించారు
కనెక్టివిటీ: ఇది జాతీయ రహదారులను అనుసంధానిస్తూ, నగరం లోపలికి వాహనాల రాకను తగ్గిస్తుంది.
మాస్టర్ ప్లాన్ రోడ్లు: భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభమయ్యే నాటికి దానికి అనుసంధానంగా ఉండే 7 కీలక మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేయాలని ఇప్పటికే వీఎంఆర్‌డీఏ (VMRDA) అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

**పేదలందరికీ సొంతింటి కల నెరవేరుస్తాం**
గృహనిర్మాణ శాఖపై జరిగిన వర్క్ షాప్‌లో మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మురికివాడల్లో నివసించే పేదలకు శాశ్వత గృహవసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీతమ్మధార వంటి ప్రాంతాల్లోని మురికివాడలను ఆధునీకరించి, పీపీపీ పద్ధతిలో అపార్ట్‌మెంట్లను నిర్మించే యోచనలో ఉన్నామని వెల్లడించారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన నగరంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి సంస్థల సహకారం కూడా తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.
అధికారులకు హెచ్చరిక
నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిర్మాణ పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదని అధికారులను మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మరియు హడ్కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలు షురూ.. !!

మొదటి పేజీ తరువాయి

వాటిలో ప్రధానంగా:

గిగ్ వర్కర్ల కొత్త చట్టం : గిగ్ వర్కర్లు , హక్కుల పరిరక్షణ కోసం కొత్త చట్టానికి మద్దతుపై చర్చించనున్నారు.

విద్యా విధానం -- విద్యా రంగంలో కొత్త విధానాల అమలు, మార్పులు, బడ్జెట్ కేటాయింపు.

సోషల్ మీడియా కట్టడి -- ఫేక్ న్యూస్, హార్మ్ కంటెంట్ నియంత్రణపై చట్టపరమైన చర్చ.

మూసీ నది ప్రక్షాళన -- నదీ జలాలు, రోడ్లపై దుష్ప్రభావాల నివారణపై చర్చ.

కాళేశ్వరం ప్రాజెక్టు -- ప్రాజెక్ట్ పనులు, సీబీఐ మౌన పరిస్థితులు, రియల్టీ పరిశీలన.

ఈ సమావేశాల్లో ఆవిష్కరణలు, చట్టాలపై చర్చలు, పౌర సంక్షేమానికి సంబంధించి నిర్ణయాలను తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది..

# గ్యాస్ 'మంట'

## : తెలుగు రాష్ట్రాల్లో సిలిండర్ల కొరత!

మొదటి పేజీ తరువాయి



హోటల్ పరిశ్రమపై తీవ్ర ప్రభావం
హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లోని వేలాది హోటళ్లు, టిఫిన్ సెంటర్లు కమర్షియల్ గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. ఏజెన్సీల వద్ద స్టాక్ లేకపోవడం, బుక్ చేసినా వారం రోజుల వరకు డెలివరీ కాకపోవడంతో నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ధరల పెంపు: కొరతను సాకుగా చూపి కొన్ని చోట్ల బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

హాస్టళ్ల అవస్థలు: విద్యార్థులు, ఉద్యోగులు ఉండే ప్రైవేట్ హాస్టళ్లలో గ్యాస్ లేక సమయానికి భోజనం అందించలేని పరిస్థితి నెలకొంది.

**ప్రత్యామ్నాయాల వైపు చూపు**
గ్యాస్ కొరత తీవ్రమవ్వడంతో ప్రజలు మరియు వ్యాపారులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నారు.

విద్యుత్ పొయ్యిలు : మధ్యతరగతి కుటుంబాలు గృహ అవసరాల కోసం ఇండక్షన్ స్టౌవ్‌లను ఆశ్రయిస్తున్నాయి. దీంతో ఎలక్ట్రానిక్ షాపుల్లో వీటికి గిరాకీ పెరిగింది.


కట్టెల పొయ్యిలు: గ్రామీణ మరియు పట్టణ శివారు ప్రాంతాల్లో చిన్న చిన్న హోటల్ నిర్వాహకులు మళ్లీ పాత కాలపు కట్టెల పొయ్యిలను వెలిగిస్తున్నారు.

సోలార్ కుక్కర్లు: దీర్ఘకాలిక పరిష్కారం కోసం కొందరు సోలార్ శక్తి వైపు మొగ్గు చూపుతున్నారు.

**కారణం ఏమిటి?**
గ్యాస్ కంపెనీల వద్ద ఉన్న సాంకేతిక లోపాలు, రిఫైనరీల నిర్వహణ పనులు మరియు రవాణాలో తలెత్తిన ఆటంకాలే ఈ కొరతకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏజెన్సీల వద్ద వెయిటింగ్ లిస్ట్ పెరిగిపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.
ప్రభుత్వాలు తక్షణమే స్పందించి గ్యాస్ కంపెనీలతో చర్చలు జరపాలని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో సామాన్యుడి వంట గదిలో మంట ఆరిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# తమిళనాట పొత్తుల 'తలైవా'

మొదటి పేజీ తరువాయి



పొత్తు కుదిరితే విజయ్‌కు 'ఉప ముఖ్యమంత్రి' పదవిని ఆఫర్ చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**సరికొత్త సమీకరణం.. బీజేపీ భారీ వ్యూహం!**
తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి బలమైన ప్రాంతీయ పార్టీలను ఎదుర్కోవాలంటే ఒక గ్లామర్ ఉన్న నాయకత్వం అవసరమని బీజేపీ భావిస్తోంది. విజయ్‌కు ఉన్న అశేష యువజన అభిమాన గణం తమకు కలిసొస్తుందని ఢిల్లీ పెద్దలు అంచనా వేస్తున్నారు.
**డెడ్ లైన్ ఆఫర్:** 2026 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో ఉమ్మడి పోరాటం చేయాలని బీజేపీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.
**పదవి ఎర:** కూటమి అధికారంలోకి వస్తే విజయ్‌కు అత్యంత కీలకమైన డిప్యూటీ సీఎం పదవితో పాటు, ఆయన పార్టీకి గణనీయమైన సంఖ్యలో మంత్రి పదవులు ఇచ్చేందుకు బీజేపీ అంగీకరించినట్లు సమాచారం.
**విజయ్ నిర్ణయం ఏంటి?**
ఇప్పటివరకు ఒంటరి పోరు అని ప్రకటించిన విజయ్, మారిన పరిస్థితుల దృష్ట్యా తన నిర్ణయాన్ని పునరాలోచించుకుంటున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అధికార డీఎంకేను ఎదుర్కోవాలంటే జాతీయ పార్టీ అండదండలు అవసరమని పార్టీలోని కొందరు కీలక నేతలు విజయ్‌కు సూచించినట్లు తెలుస్తోంది. అయితే, తమిళనాడులో 'ద్రవిడ భావజాలం' మరియు 'జాతీయవాదం' మధ్య సమతుల్యత ఎలా కుదురుతుందనే అంశంపై చర్చలు సాగుతున్నాయి.

**కలవరంలో ద్రవిడ పార్టీలు**
విజయ్ మరియు బీజేపీ పొత్తు వార్తలు అధికార డీఎంకే మరియు ప్రతిపక్ష ఏఐఏడీఎంకే వర్గాల్లో కలవరం పుట్టిస్తున్నాయి. ఒకవేళ ఈ రెండు శక్తులు కలిస్తే ఓట్ల చీలిక జరిగి, తమ గెలుపు అవకాశాలు దెబ్బతింటాయని వారు భావిస్తున్నారు. ముఖ్యంగా యువత ఓట్లు విజయ్ వైపు మళ్లే అవకాశం ఉండటంతో, అప్రమత్తమైన అధికార పార్టీ ఇప్పటికే తన వ్యూహాలకు పదును పెడుతోంది.
**కీలక అంశాలు:**
**మద్దతు:** విజయ్ పార్టీకి ఉన్న 'మాస్' ఇమేజ్, బీజేపీకి ఉన్న 'క్యాడర్' బలం కలిస్తే తమిళ రాజకీయాల్లో మూడో ప్రత్యామ్నాయం బలపడే అవకాశం ఉంది.
**ప్రకటన:** వచ్చే కొద్ది రోజుల్లో విజయ్ తన పార్టీ కార్యకర్తలతో సమావేశమై ఈ పొత్తుపై అధికారికంగా స్పందించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.
ఏది ఏమైనా, వెండితెరపై రికార్డులు సృష్టించిన విజయ్, ఇప్పుడు రాజకీయ క్షేత్రంలో బీజేపీతో కలిసి ఎలాంటి అద్భుతాలు చేస్తారో వేచి చూడాలి.

# కొల్లూరు ప్లాట్ యజమానుల ఐక్యత

## మెసారా ఇన్‌ఫ్రాతో కలిసి విజయపథం వైపు అడుగులు

కొల్లూరు భూముల అంశంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న వివాదాల మధ్య ఇప్పుడు ప్లాట్ యజమానులు ఐక్యంగా ముందుకు రావడం ఒక కొత్త దిశగా భావిస్తున్నారు. తమ హక్కులను కాపాడుకోవడం మాత్రమే కాకుండా, చట్టబద్ధమైన పరిష్కారాన్ని సాధించడానికి సమిష్టిగా ముందుకు సాగాలని వారు నిర్ణయించుకున్నారు. ముఖ్యంగా మెసారా ఇన్‌ఫ్రా గ్రూప్‌తో కలిసి పనిచేయడం ద్వారా విజయపథం వైపు అడుగులు వేస్తున్నామని ప్లాట్ యజమానులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల జరిగిన సమావేశంలో పెద్ద సంఖ్యలో ప్లాట్ యజమానులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కొల్లూరు భూముల అంశంలో చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలకు ఇక శాశ్వత పరిష్కారం కనుగొనాల్సిన సమయం వచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. అందుకే సమిష్టి శక్తితో ముందుకు సాగితేనే విజయం సాధ్యమవుతుందని భావించి ఒకే వేదికపై నిలవాలని నిర్ణయించారు.

### 1984లో చట్టబద్ధంగా జరిగిన ప్లాట్ల విభజన

కొల్లూరు భూముల చరిత్రను పరిశీలిస్తే, 1984 సంవత్సరంలో ఈ ప్రాంతంలోని భూములను చట్టబద్ధంగా ప్లాట్లుగా విభజించినట్లు రికార్డులు చూపిస్తున్నాయి. అప్పటి నిబంధనలకు అనుగుణంగా చిన్న చిన్న ప్లాట్లుగా విభజించి వాటిని కొనుగోలు, విక్రయాలు చేశారు. చాలా మంది మధ్యతరగతి కుటుంబాలు తమ జీవిత పొదుపులతో ఈ ప్లాట్లను కొనుగోలు చేశారు.

ఈ లావాదేవీలు రిజిస్ట్రేషన్ ప్రక్రియల ద్వారా చట్టబద్ధంగా జరిగాయని ప్లాట్ యజమానులు చెబుతున్నారు. మొదటి కొనుగోళ్లు జరిగిన తరువాత కూడా అనేకసార్లు ఈ ప్లాట్లు చేతులు మారాయి. అయితే ప్రతి లావాదేవీ కూడా చట్టబద్ధ రిజిస్ట్రేషన్ల ద్వారానే జరిగిందని వారు పేర్కొంటున్నారు. అందువల్ల ఈ ప్లాట్లపై తమకు చట్టబద్ధ హక్కులు ఉన్నాయని యజమానులు స్పష్టం చేస్తున్నారు.

### అవుటర్ రింగ్ రోడ్ ప్రతిపాదనతో పరిస్థితుల మార్పు

2002 ప్రాంతంలో అవుటర్ రింగ్ రోడ్ ప్రతిపాదన వెలువడిన తరువాత కొల్లూరు ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. భవిష్యత్ నగరాభివృద్ధిలో కీలక కేంద్రంగా మారే అవకాశముండటంతో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు వేగంగా పెరిగాయి.

ఈ నేపథ్యంలో కొంతమంది ప్రభావశీలులు రంగప్రవేశం చేసి పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేశారని ప్లాట్ యజమానులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ప్లాట్లుగా విభజించి విక్రయించిన భూములను తిరిగి ఎకరాలుగా చూపిస్తూ కొత్త లావాదేవీలు జరిగాయని వారు చెబుతున్నారు. చిన్న చిన్న ప్లాట్లుగా ఉన్న భూములను పెద్ద భూభాగాలుగా చూపిస్తూ కొనుగోలు విక్రయాలు జరిగాయని ప్లాట్ యజమానుల వర్గాలు పేర్కొంటున్నాయి.

దీంతో అసలు ప్లాట్ యజమానుల హక్కులు ప్రశ్నార్థకంగా మారాయి. తమ హక్కులను కాపాడుకోవడానికి అనేక మంది న్యాయపోరాటం ప్రారంభించారు. ఈ పోరాటం సంవత్సరాల పాటు కొనసాగింది.

### లోకాయుక్త తీర్పుతో ప్లాట్ యజమానులకు చట్టబద్ధత

కొల్లూరు భూముల అంశం వివిధ స్థాయిల్లో విచారణకు వెళ్లిన తరువాత లోకాయుక్త దృష్టికి చేరింది. ఈ వ్యవహారంపై జరిగిన విచారణలో 1984లో జరిగిన ప్లాట్ల విభజన మరియు తరువాత జరిగిన చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ లావాదేవీలకు ప్రాముఖ్యత ఉందని అభిప్రాయాలు వ్యక్తమైనట్లు ప్లాట్ యజమానులు చెబుతున్నారు.




ఈ పరిణామం ప్లాట్ యజమానులకు ఒక పెద్ద ఊరటగా మారింది. తమ కొనుగోళ్లు చట్టబద్ధమైనవే అన్న నమ్మకం మరింత బలపడింది. న్యాయపరంగా తమ వాదనకు బలం లభించడంతో వారు మరింత ధైర్యంగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు.

### మెసారా ఇన్‌ఫ్రాతో కలిసి కొత్త దిశలో అడుగులు

ఈ నేపథ్యంలో ఇటీవల ప్లాట్ యజమానులు సమావేశమై ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై విడివిడిగా పోరాడటం కాకుండా ఒక సమిష్టి వేదికపై ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ పోరాటంలో మెసారా ఇన్‌ఫ్రా గ్రూప్‌తో కలిసి పనిచేయాలని వారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

మెసారా ఇన్‌ఫ్రా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మారెళ్ల పెంచల సుబ్బారెడ్డి నాయకత్వంపై ప్లాట్ యజమానులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. చట్టబద్ధమైన మార్గాల్లో తమ సమస్యకు పరిష్కారం సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని వారు భావిస్తున్నారు. మెసారా గ్రూప్ తమకు మద్దతుగా నిలవడం వల్ల సమస్య పరిష్కారం దిశగా ముందడుగు పడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### విజయపథం వైపు ప్లాట్ యజమానుల ప్రయాణం

సమావేశంలో పాల్గొన్న పలువురు ప్లాట్ యజమానులు మాట్లాడుతూ, తమ ప్లాట్లు చట్టబద్ధంగా కొనుగోలు చేసినవేనని, వాటిపై తమకు పూర్తి హక్కులు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలు తీసుకోవడంలో మెసారా ఇన్‌ఫ్రా సహకారం కీలకమవుతుందని వారు పేర్కొన్నారు.

ఇకపై కొల్లూరు ప్లాట్ యజమానులు ఒక సమాఖ్యగా పనిచేస్తూ ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు తమ సమస్యలను సమగ్రంగా తెలియజేయాలని నిర్ణయించారు. న్యాయబద్ధమైన మార్గాల్లో పోరాటం కొనసాగిస్తూ తమ హక్కులను సాధించుకోవాలని వారు సంకల్పించారు.

### సమస్య పరిష్కారంపై పెరుగుతున్న ఆశలు

మొత్తం మీద కొల్లూరు భూముల అంశంలో తాజా పరిణామాలు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. ప్లాట్ యజమానుల ఐక్యత, లోకాయుక్త స్థాయిలో వచ్చిన పరిణామాలు, మెసారా ఇన్‌ఫ్రా గ్రూప్ మద్దతు వంటి అంశాలు కలిసి సమస్య పరిష్కారానికి మార్గం సుగమం చేస్తున్నాయని భావిస్తున్నారు.

ప్లాట్ యజమానులు ఇప్పుడు ఒక స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు -- తమ చట్టబద్ధ హక్కులను సాధించుకోవడం. మెసారా ఇన్‌ఫ్రాతో కలిసి విజయపథం వైపు సాగుతున్న ఈ ప్రయాణం త్వరలోనే సానుకూల ఫలితాలను అందిస్తుందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# నక్కపల్లిలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

## జెండా ఆవిష్కరణ.. అడ్డురోడ్డు వరకు భారీ బైక్ ర్యాలీ



అనకాపల్లి జిల్లా,మార్చి 15(నక్కపల్లి) : జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని నక్కపల్లిలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, పార్టీ సీనియర్ నాయకుడు తోట నగేష్ కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి జనసైనికులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నక్కపల్లి పార్టీ కార్యాలయం నుంచి అడ్డురోడ్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.జనసేన జెండాలు,నినాదాలతో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా తోట నగేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ రాష్ట్రంతో పాటు దక్షిణ భారతదేశంలో వేగంగా ఎదుగుతోందని పేర్కొన్నారు.కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయానికి పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.పాయకరావుపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేస్తున్నారని చెప్పారు.గత ఏడాది నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో 8 వేల సభ్యత్వాలు నమోదు కాగా,రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ నాయకత్వంలో మరో 6 వేల సభ్యత్వాలు నమోదు కావడంతో మొత్తం 15 వేల సభ్యత్వాలు నమోదైనట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా బోడపాటి శివదత్ మాట్లాడుతూ,13 సంవత్సరాల క్రితం పవన్ కళ్యాణ్ ప్రజాసేవ లక్ష్యంగా జనసేన పార్టీని స్థాపించారని తెలిపారు.ప్రారంభ దశలో ఎన్నో విమర్శలు ఎదురైనా వెనుదిరగకుండా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారని అన్నారు.ఎన్నికల్లో ఎదురైన పరాజయాలను పాఠాలుగా తీసుకుని 2024 ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని చెప్పారు.ప్రస్తుతం కేంద్రం,రాష్ట్ర స్థాయిలో జనసేన కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.గిరిజన ప్రాంతాల్లో రోడ్లు,మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.పార్టీ కోసం జనసైనికులు నిస్వార్థంగా కష్టపడుతున్నారని,ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేనాపతి బాబురావు (మాస్టర్),కురందాస్ అప్పలరాజు,పాము గణేష్,ఎలమంచిలి చంద్రావు,బాలేపల్లి ఏసు,జువాది బద్రి,బత్తుల బాబురావు,సేనాపతి జగదీష్,బత్తిన వాసు,బత్తిన గోవిందు తదితర నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

## ఇందేశమ్మవాక రహదారి పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలన



అనకాపల్లి జిల్లా,మార్చి 15 (కోటఉరట్ల) : కోటఉరట్ల మండలం ఇందేశమ్మవాక వద్ద వెలసిన శ్రీ ఇందేశమ్మ అమ్మవారిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి రాష్ట్ర ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు నిలవాలని ప్రార్థించారు.అనంతరం ఇందేశమ్మవాక ప్రాంతంలోని కొండ ప్రాంతం మరియు అక్కడి రహదారి పరిస్థితిని మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.దశాబ్దాలుగా స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

కొండను తొలిచి నూతన రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులు,స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అభివృద్ధి,సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అనిత స్పష్టం చేశారు.

# ఈద్గా రోడ్డు పనులు ప్రారంభించిన తెదేపా రాపూరు పట్టణ అధ్యక్షులు కోటినాయుడు



నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్):– నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని రాపూరు పట్టణంలోని ముస్లింలు ఏంతో పవిత్రంగా భావించే ఈద్గారోడ్డు కోసం ఎన్నో సంవత్సరాల నుండి ముస్లింలు సోదరులు ఇబ్బందులను గుర్తించి వెంకటగిరి యం.యల్ ఏ. కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాలతో రాపూరు పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏదోటి కోటినాయుడు ఆదివారం రోడ్డు పనులును శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటి నాయుడు మాట్లాడుతూ మతం ఏదైనా రక్తం ఒక్కటే నని మన గ్రామం అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం కావాలని తెలిపారు

# మాజీ డీజీపీ "దొర"కు "బండి" నివాళి

## రిటైర్డ్ డీజీపీ దొర సేవలను స్మరించుకున్న కేంద్ర మంత్రి సంజయ్

## హెచ్.జె.దొర కుటుంబ సభ్యులను పరామర్శించిన బండి సంజయ్



హైదరాబాద్ (బిఎన్ఎస్): "నిజాయితీ, క్రమశిక్షణ, ధైర్యానికి మారుపేరు మాజీ డీజీపీ హెచ్.జె.దొర అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. నక్సలిజం నిర్మూలన కోసం నిరంతరం పనిచేస్తూ శాంతి భద్రతల రక్షణలో పోలీస్ వ్యవస్థకు గౌరవం తీసుకొచ్చిన అధికారి దొర అని పేర్కొన్నారు.

హైదరాబాద్ లోని హెచ్.జే.దొర నివాసానికి వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా హెచ్.జె.దొర కుమారుడు సత్యనారాయణ, కూతురు సాయిలీలతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హెచ్.జె.దొర సేవలను గుర్తు చేశారు.

"ఉమ్మడి ఏపీలో అత్యంత వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాలో సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన హెచ్.జె.దొర కష్టపడి డిగ్రీ చదువుకోవడమే కాకుండా 1972 బ్యాచ్ ఐపీఎస్ గా సెలెక్టై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వివిధ హోదాల్లో పని చేస్తూ డీజీపీగా సేవలందించడం గొప్ప విషయం. కష్టపడి నిజాయితీగా, నమ్మకంగా, క్రమశిక్షణతో పనిచేసిన అధికారి దొర" అని కొనియాడారు.

# పూల సుగంధాలతో అలరించిన శ్రీవారి సప్తవర్ణ పుష్పయాగం



తిరుపతి (బిఎన్ఎస్): శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.

మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం కన్నులపండుగగా నిర్వహించారు. 12 రకాల పుష్పాలు, 6 రకాల ఆకులతో స్వామివారికి పుష్పయాగాన్ని నిర్వహించారు. చామంతి, రోజాలు, గన్నేరు, సంపంగి, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, తామర, కలువ, మొగలిరేకులు, మాను సంపంగి పుష్పాలు, తులసి, దవనం, మరవం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను ఉపయోగించారు. పుష్పయాగానికి 4 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారు. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పుష్పాలు విరాళంగా అందాయి.

# కొంప ముంచిన కుటుంబ కలహాలు



భువనగిరి (బిఎన్ఎస్): యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. భువనగిరి మండలం తుక్కపురం గ్రామంలో ఓ తల్లి తన కుమారుడు, కుమార్తెపై కత్తితో దాడి చేసి అనంతరం ఆత్మహత్యకు యత్నించిన సంఘటన కలకలం రేపుతోంది.

బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామానికి చెందిన బెజ్జంకి నరేందర్ రెడ్డి భార్య నీలిమకు, భర్తతో గత కొన్ని రోజులుగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నట్లు బంధువులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నీలిమ నిన్ననే తన తల్లి ఇంటి వద్దకు తుక్కపురం గ్రామానికి వచ్చినట్లు సమాచారం.

ఈరోజు తెల్లవారుజామున నీలిమ తన కుమార్తె క్రితి రెడ్డి, కుమారుడు అంశాత్ రెడ్డి పై కత్తితో దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో గొంతు కోయడంతో కుమార్తె క్రితి రెడ్డి అక్కడికక్కడే మృతి చెందింది.

కుమారుడు అంశాత్ రెడ్డి తృటిలో తప్పించుకుని కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. అనంతరం నీలిమ కూడా ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం.

గాయపడిన అంశాత్ రెడ్డిని, అలాగే ఆత్మహత్యకు యత్నించిన నీలిమను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నీలిమ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సైదాపురం ఎ.పి.యం. ఆకస్మిక మరణం



నెల్లూరు జిల్లా సైదాపురం (బిఎన్ఎస్): –నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని సైదాపురం మండలం సంఘమిత్ర కార్యాలయం ఏ.పి.యం.గా పనిచేస్తున్న రాధ అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం తెల్లవారుజామున స్వగ్రామమైన మర్రిపాడు మండలం పల్లవోలు గ్రామంలో మృతి చెందారు. ఆమె మృతితో సంఘమిత్ర కార్యాలయం సిబ్బంది, బంధువులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆదివారం ఆమె మృతదేహాన్ని పలువురు అధికారులు, సంఘమిత్ర కార్యాలయం సిబ్బంది సందర్శించి నివాళులు అర్పించారు.

# నిత్యాన్నధానంకి విరాళం



నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్): –ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రాపూరు మండలంలోని పెంచలకొన క్షేత్రంలో వెలసియున్న శ్రీపెనుశీల లక్ష్మీనరసింహస్వామి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం నిత్యాన్నధానం పథకం అభివృద్ధికి నెల్లూరు జిల్లా అనంతసాగరం వాస్తవ్యులు క్రీ"శే. బట్రెరేడ్డి వెంకటసుబ్బారెడ్డి గారి జ్ఞాపకార్థం వారి వారసులు అక్క లక్ష్మీ ప్రసన్న, తమ్ముడు శ్రీధర్ రెడ్డి ఆదివారం నిత్యాన్నధానం పథకంకి లక్షరూపాయలు నగదు రూపంలో దేవస్థానం శిబ్బంది చేతికి అందజేశారు. అనంతరం వారికి దేవస్థానం శిబ్బంది ఆలయ మర్యాదలతో శ్రీవార్ల దర్శనం స్వామివార్ల శేష వస్త్రములు మరియు ప్రసాదం అందజేశారు.

# కడపలో 10 పరీక్షలకు గట్టి బందోబస్తు



కడపజిల్లా(బిఎన్ఎస్) మార్చి 15:- ఈనెల16 నుంచి ఏప్రిల్ 1 వరకు ప్రతీ రోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా గట్టి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు.

పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ నచికేత్ ఆదేశించారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు.

విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరు కావాలని, కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది పదవ తరగతి పరీక్షల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది లేదా వ్యక్తులు గానీ ఉండరాదని తెలిపారు.

మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు విద్యార్థులు ఎవరైనా పాల్పడిన, లేదా వారికి ఎవరైనా సహకరించిన, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఏపరీక్షా కేంద్రం వద్ద అయిన ఎటువంటి చిన్న అవాంఛనీయ ఘటన జరిగిన వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపిఎస్ తెలియజేశారు...

# ఎర్రతోరణాలతో ముస్తాబయిన రాజమండ్రి

రాజమహేంద్రవరం.. (బిఎన్ఎస్) , మార్చి 15: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 6 వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా సోమవారం రాజమండ్రి లో మున్సిపల్ కార్మికుల మహా ప్రదర్శన బహిరంగ సభ జరగనుందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు

రాష్ట్ర మహాసభలు 16 17 18 తేదీలలో జరుగుతున్న సందర్భంగా ఆదివారం ఉదయం నుండి పారిశుధ్య కార్మికులు, ముఖ్యంగా మహిళలు ఏఐటీయూసీ తోరణాలు, జెండాలు ఆయా కూడళ్ల వద్ద ఏర్పాటు చేశారు ముఖ్యంగా మహిళా కార్మికులు స్తంభాలు ఎక్కి ఫ్లెక్సీ లు కట్టారు వారికి ఏపీ యూనియన్ రెడ్ సెల్యూట్ తెలియ జేసింది

ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం 2: 30 గంటలకు స్థానిక మున్సిపల్ స్టేడియం నుండి కార్మిక ప్రదర్శన ప్రారంభం అవుతుందని అక్కడ నుండి బైపాస్ రోడ్డు, చర్చి సెంటర్, జాంపేట గాంధీ బొమ్మ, గణేష్ చౌక్, దేవీచౌక్, గోకవరం బస్ స్టాండ్ మీదుగా సుబ్రహ్మణ్యం మైదానం లో బహిరంగ సభ జరగనుందని అన్నారు


ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య, అఖిలభారత మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్ (కేరళ)జాతీయ ఉపాధ్యక్షులు రంజిత్ కుమార్ (తమిళనాడు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసురత్నం ప్రధాన వక్తగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం వెంకట సుబ్బయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు కోశాధికారి కొండలరావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుబ్బారాయుడు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సభకు యూనియన్ అధ్యక్షులు ఏ రంగనాయకులు అధ్యక్షత వహిస్తారని తెలిపారు

ఈ ఏర్పాటులో ఉపాధ్యక్షులు ధనాల దుర్గమ్మ, ప్రధాన



కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బంగారు గిరి, గూడపు గిరి, కాకి శారద, మీసాల రమణ , సతీష్ దేవి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవ్వాలి: మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరుకావాలని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ప్రభుత్వానికి కేసీఆర్ సలహాలు ఇవ్వాలని కోరారు. మూసీపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. ఫ్లోరైడ్‌తో నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మూసీ ప్రక్షాళన చేస్తే వారి జీవితాలు కూడా బాగుపడతాయన్నారు.

# కావూరి కుటుంబానికి చంద్రబాబు పరామర్శ



హైదరాబాద్ (బిఎన్ఎస్): అనారోగ్యంతో మృతి చెందిన కేంద్ర మాజీ మంత్రి కావూరు సాంబశివరావు కుటుంబ సభ్యుల్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పరామర్శించారు. హైదరాబాద్ లో కావూరు నివాసానికి వెళ్లిన సీఎం.. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన కేంద్ర మంత్రిగా, ప్రజాప్రతినిధిగా కావూరు సాంబశివరావు అందించిన సేవల్ని గుర్తు చేసుకున్నారు.

# ఆరోగ్యకరమైన జీవితం కోసం వ్యాయామం

**లైఫ్ లో ప్రతి ఒక్కరికి ఫిట్ నెస్ చాలా అవసరం**

**ప్రిజమ్ మరియు టోనప్ జిమ్ ఆధ్వర్యంలో 3k రన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**




రాజమహేంద్రవరం (బిఎన్ఎస్) మార్చి15 : ఆరోగ్యకరమైన జీవితం జీవించాలంటే ప్రతి వ్యక్తి వ్యాయామం కోసం సమయం కేటాయించాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పిలుపు ఇచ్చారు. ఆదివారం ఏ.వి అప్పారావు రోడ్ లోని ప్రిజమ్ మరియు టోన్ అప్ జిమ్ ఆధ్వర్యంలో3 కే రన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు జెండా ఊపి 3 కె రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడు తూ లైఫ్ లో ఫిట్నెస్ చాలా అవసరమని అన్నారు ఆరోగ్యకరమైన జీవితం లేకపోతే చేయగలిగేది ఏమీ లేదని వివరించారు. 40 సంవత్సరాలు దాటిన తరువాత దాని విలువ తెలుస్తుందని తెలిపారు. వ్యాయామం కోసం ప్రతి వ్యక్తి రోజులు కొంత భాగం సమయాన్ని కేటాయించాలని సూచించారు. సమయం లేదని అంటున్నారంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకుంటున్నట్టేనని వివరించారు. వ్యాయామం కోసం తప్పనిసరిగా సమయం కేటాయించాలని తెలిపారు. వ్యాయామం విషయంలో తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా ప్రిజమ్ మరియు టోన్ అప్ జిమ్ ఏం.డి కృష్ణ తేజ మాట్లాడుతూ యువతలో ఆరోగ్యం పై శ్రద్ధ పెంపొందించే చేందుకే జిమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు జిమ్ ను ఉపయోగించుకొని ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని సూచించారు. 3 కే రన్ ఏవి అప్పారావు రోడ్ లోని ప్రిజమ్ జిమ్ నుంచి బయలుదేరి రామాలయం సెంటర్ కు చేరుకుని, అక్కడ నుంచి తిరిగి ప్రిజం జిమ్ కు చేరుకుంది. విజేతలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్

## 262 మందిపై కేసులు నమోదు



సైబరాబాద్ :(బిఎన్ఎస్): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 262 మందిపై కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ--× రంజన్ రతన్ కుమార్ తెలిపారు.

తనిఖీల్లో 205 మంది ద్విచక్ర వాహనదారులు, 05 ఆటో డ్రైవర్లు, 50 కార్ డ్రైవర్లు, 02 హెవీ వాహన డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డారు. వీరందరినీ అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు చేపట్టి కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్‌ట్రేషన్ (బీఏసీ) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 233 మంది 36 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 19 మంది 201 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, మరో 10 మంది 301 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.

మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత--2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఇక గత వారం (09.03.2026 నుంచి 14.03.2026 వరకు) కోర్టులు మొత్తం 187 డ్రంక్ డ్రైవింగ్ కేసులను పరిష్కరించాయి. వీరిలో ఇద్దరికి జరిమానాతో పాటు జైలు శిక్ష, 23 మందికి జరిమానా మరియు సోషల్ సర్వీస్, మరో 162 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

## బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా సాబాధ విజయ్ కుమార్ నియామకం



రాజేంద్రనగర్: భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రారావుకి, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి సీనియర్ నాయకులతో పాటు రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పదాధికారులకు, కార్యకర్తలకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని విజయ్ కుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, కిసాన్, మహిళా మరియు యువమోర్చా విభాగాల సమన్వయంతో, ప్రజల పక్షాన పోరాడుతూ భారతీయ జనతా పార్టీని సామాన్యులకు మరింత చేరువ చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అభ్యున్నతి కోసం, రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయేందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



బిఎన్ఎస్ ,రామంతపూర్: రామంతపూర్ బగయత్ పరిధిలోని వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా, అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. కాలనీ అభివృద్ధిపై యువతకు ఉన్న మక్కువను చాటుతూ, యువ నాయకుడు విజయేందర్ రెడ్డి (చింటూ) తన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు పోటీగా మరెవరూ నామినేషన్లు వేయకపోవడంతో, ఎన్నికల కమిటీ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించింది. స్థానిక బీరప్ప దేవాలయం వద్ద కాలనీ ప్రజల సమక్షంలో నిర్వహించిన ఈ ప్రక్రియ, కాలనీ వాసుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాలనీ పెద్దలకు, మహిళలకు మరియు యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ప్రధానంగా ఉన్న రహదారులు, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్యం మరియు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలందరి సహకారంతో వెంకట సాయి నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, సభ్యులు రవి, సంజీవ, రవి శర్మ, శంకర్, శ్రీనివాస్ గౌడ్, స్వామితో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ నివాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన అధ్యక్షుడిని ఘనంగా సత్కరించారు. ఎటువంటి విభేదాలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికలు ముగియడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రంజాన్ తోఫాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి, మార్చి 15: (బిఎన్ఎస్ మీడియా) : రంజాన్ మాసం సహనం, సేవాభావం మరియు సోదరభావానికి ప్రతీక అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూనగర్‌లోని మస్జీద్-ఏ-నూరాని వద్ద ఆదివారం నిర్వహించిన రంజాన్ తోఫా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు తోఫాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైన కాలంగా భావిస్తారని తెలిపారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలు చేస్తూ ఆధ్యాత్మిక భావనతో ఈ పవిత్ర మాసాన్ని గడుపుతారని పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు సహాయంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున రంజాన్ తోఫాలను అందజేస్తున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ తోఫాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మస్జీద్-ఏ-నూరాని ప్రెసిడెంట్ షైక్ గఫర్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ౹ూఎణజ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ఖాదర్ ఖాన్, గఫర్, తహేర్, ఇర్ఫాన్, సల్మాన్, షైబాజ్, అలీం, ముక్రమ్, నసీమ్, ఇబ్రహీం, షాదిక్, జైనుద్దీన్, జావీద్, దస్తగిర్, ఖలేద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


## నమ్మకంగా చేరారు.. నిలువునా దోచేశారు : హైదరాబాద్‌లో మరో భారీ చోరీ



న్యూస్ డెస్క్, 15 మార్చి (బిఎన్ఎస్): నగరంలోని అత్యంత సంపన్న ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో మరో భారీ చోరీ కలకలం రేపింది. నమ్మకంగా ఇంట్లో పనికి చేరిన నేపాల్‌కు చెందిన దంపతులు, యజమాని లేని సమయం చూసి సుమారు రూ.2 కోట్ల విలువైన వజ్రాభరణాలతో ఉడాయించారు. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 25లోని అనిరుధ్ రెడ్డి అనే వ్యక్తి నివాసంలో 45 రోజుల క్రితమే నేపాల్‌కు చెందిన ఒక దంపతులు పని మనుషులుగా చేరారు. వీరిపై నమ్మకంతో యజమాని కుటుంబం ఇంటి బాధ్యతలను వారికి అప్పగించింది.

శనివారం రాత్రి రాత్రి అంతా పడుకున్న తర్వాత అదే అదనుగా భావించిన దంపతులు ఇంట్లోని లాకర్లను పగులగొట్టారు. అందులో ఉన్న విలువైన వజ్రాల హారాలు, బంగారు ఆభరణాలు, రోలెక్స్ వాచీలు మరియు నగదును దోచుకుని పారిపోయారు. ఆదివారం ఉదయం యజమాని లాకర్లు తెరిచి ఉండటం మరియు పని మనుషులు కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన జూబ్లీహిల్స్ పోలీసులు.. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇంట్లో పని మనుషులను పెట్టుకునే ముందు వారి పూర్తి వివరాలు మరియు ఆధార్ కార్డులను సమీప పోలీసు స్టేషన్‌లో ఇచ్చి 'పోలీస్ వెరిఫికేషన్' చేయించుకోవాలని పోలీసులు నగరవాసులకు సూచిస్తున్నారు.

## లారీ బైక్ ఢీ.. ఇద్దరు యువకులు దుర్మరణం



న్యూస్ డెస్క్, 15 మార్చి (బిఎన్ఎస్): వలిగొండ మండలం అరూరు గ్రామ శివారు తొర్రూరు రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వలిగొండ నుండి తొర్రూరు వైపు వెళ్తున్న లారీని బైక్ ఢీకొనడంతో బైక్ పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతిని జేబులో దొరికిన ఆధార్ కార్డు ఆధారంగా ఒకరు అనురాగ్ రాయ్(28) బంగ్లా హిందూపూర్ బంకుర జిల్లా, వెస్ట్ బెంగాల్‌కు చెందిన వారీగా గుర్తించారు. ఇంకొకరి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం తెలిసిన ఎస్ఐ యుగేందర్ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు మృతుల సెల్ ఫోన్ ఆధారంగా వారి వివరాలు సేకరించి పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## అనుశ్రీ ఛారిటబుల్ సొసైటీ వ్యవస్థాపకురాలు 'అను'కు గోల్డెన్ నంది అవార్డు ప్రధానం



బిఎన్ఎస్ ,హైదరాబాద్: అనాథ మరియు అర్ధ అనాథ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న అనుశ్రీ ఛారిటబుల్ సొసైటీ వ్యవస్థాపకురాలు, జనరల్ సెక్రటరీ అనుని ప్రతిష్టాత్మక 'గోల్డెన్ నంది అవార్డు' వరించింది. సమాజంలో వెనుకబడిన పిల్లలకు కేవలం ఆహారం, వసతి కల్పించడమే కాకుండా, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఆమె చూపుతున్న చొరవను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ మెంబర్ సరిత, దయాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అనుకి ఈ అవార్డును ప్రదానం చేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు మన సంస్కృతిని ప్రతిబింబించే క్లాసికల్ డ్యాన్స్, యోగా, ధ్యానం మరియు భగవద్గీత శ్లోకాలు బోధిస్తూ వారిని క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దడం అభినందనీయమని కొనియాడారు. అవార్డు గ్రహీత అను మాట్లాడుతూ ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థులకు మంచి జీవితాన్ని ప్రసాదించేందుకు మరిన్ని వినూత్న బోధనలు చేపడతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సొసైటీ ప్రతినిధులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.


## జనగణనలో వివరాలు చెప్పకపోతే రూ.1000 ఫైన్



న్యూస్ డెస్క్, 15 మార్చి (బిఎన్ఎన్): తెలంగాణలో జరగనున్న జనగణన ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ భారతీ హోలికేరి కీలక ఆదేశాలు జారీ చేశారు. మే 11 నుంచి జూన్ 9 వరకు జరగనున్న ఈ తొలి దశ గణనలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశ జనగణన కార్యక్రమం జరగనుంది. ఈ క్రమంలో గృహాల జాబితా తయారీ, వివరాల సేకరణ కోసం అధికారులు ప్రతి ఇంటిని సందర్శిస్తారు. సర్వేలో 33 రకాల ప్రశ్నలుంటాయని, వాటికి ఖచ్చితంగా సమాధానం చెప్పాలని ప్రజలకు సూచించారు. అయితే ఎవరైనా ఉద్దేశపూర్వకంగా జనగణన ఎన్యుమరేటర్లకు వివరాలు చెప్పడానికి నిరాకరించినా లేదా తప్పుడు సమాచారం ఇచ్చినా, వారిపై రూ. 1000 జరిమానా విధిస్తామని భారతీ హోలికేరి స్పష్టం చేశారు. జనగణన చట్టం ప్రకారం ప్రభుత్వ అధికారులకు సరైన వివరాలు అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె గుర్తు చేశారు.

ఈ మొదటి దశలో ప్రధానంగా ఇళ్ల గణన, మౌలిక సదుపాయాల గురించి వివరాలు సేకరిస్తారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలు చెందకుండా అధికారులకు సహకరించాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు మరియు భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు ఈ స మాచారం ఎంతో కీలకమని అధికారులు చెబుతున్నారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే, జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి మే 11 నుండి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియలో గణన సిబ్బందికి పూర్తి వివరాలు అందించి సహకరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. కాగా రెండవ దశ జనగణన 2027 ఫిబ్రవరి 9 నుంచి 28 వరకు జరగనుంది.

## తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాల బీభత్సం.. ఈ జిల్లాల్లో దంచికొడుతున్న వానలు




న్యూస్ డెస్క్, 15 మార్చి (బిఎన్ఎస్): ఎండలతో అల్లాడిపోయిన తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఒకవైపు ఎండలు మండుతుండగానే, మరోవైపు పలు జిల్లాల్లో వడగళ్ల వానలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, నిర్మల్ జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వడగండ్ల వానలు కురుస్తుండటంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. అటు ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో కుంభవృష్టి కురవగా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో ఆకాశం మేఘావృతమై వర్షం కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. అకాల వర్షాల ధాటికి కోతకు సిద్ధంగా ఉన్న పంటలు దెబ్బతింటుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాతావరణ నిపుణుల హెచ్చరికల ప్రకారం.. అసలైన ముప్పు మార్చి 18 నుంచి 20 వరకు పొంచి ఉంది. ఈ మూడు రోజులు వాతావరణం అత్యంత ప్రచండంగా మారి, రాష్ట్రవ్యాప్తంగా 60 నుంచి 80 మి.మీ వరకు కుంభవృష్టి కురిసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమయంలో గాలుల వేగం గంటకు 60 కిలోమీటర్ల వరకు చేరవచ్చునని, దీనివల్ల విద్యుత్ స్తంభాలు నేలకూలడం, భారీ హోర్డింగ్‌లు పడిపోయే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ప్రధానంగా ఈ అకాల వర్షాలు రైతన్నల నడ్డి విరిచేలా కనిపిస్తున్నాయి. వడగళ్ల వానలకు పంటలు నేలపాలయ్యే స్థితి నెలకొంది.

ఈ విపత్కర పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. పిడుగుల బారిన పడి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నందున, ఉరుములు, మెరుపుల సమయంలో ఎవరూ చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని హెచ్చరించింది. అకాల వర్షాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు రైతులు తమ పంట ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రాబోయే 72 గంటలు అత్యంత కీలకం కావడంతో అధికార యంత్రాంగం కూడా హై అలర్ట్‌లో ఉంది.

## కేటీఆర్ కూడా డ్రగ్స్ టెస్ట్‌కు రెడీ అవ్వాలి



న్యూస్ డెస్క్, 15 మార్చి (బిఎన్ఎస్): రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌజ్‌లో జరిగిన కొకైన్ పార్టీపై తెలంగాణ కాంగ్రెస్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆదివారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఈగల్ బృందం కర్తవ్యాన్ని నెరవేరుస్తోంది. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తోంది. మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై కేటీఆర్ బృందం సమాధానం చెప్పాలి. ప్రజలు, డ్రగ్స్ రహిత సమాజం కోసం ఈగల్ టీమ్ దాడులు చేస్తోంది. కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవసరమైతే కేటీఆర్ డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం కావాలి. అసెంబ్లీ సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరం డ్రగ్స్ టెస్టులు చేసుకుని లోనికి వెళ్దాం. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు. ఆ ప్రయత్నానికి మనవంతు సాయం చేయాలి కానీ.. పోరాటాన్నే నిర్వీర్యం చేసే పనిచేయొద్దు' అని మహేశ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. కాగా, ఈ డ్రగ్స్ పార్టీలో మొత్తం 11 మంది ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, నమీద్ మిశ్రా, రితేష్ రెడ్డి సహా పలువురు వ్యాపారవేత్తలు, ఒక మహిళ పోలీసులకు చిక్కారు. ప్రాథమిక పరీక్షల్లో రోహిత్ రెడ్డి, నమీద్ మిశ్రా, రితేష్ రెడ్డి, కౌశిక్ రవి, అర్జున్ రెడ్డి, ఎంపీ పుట్టా మహేష్‌లకు పాజిటివ్ అని తేలింది. ఈ వ్యవహారం ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# సినిమా న్యూస్

## సినిమా ఆలస్యానికి నేనే కారణం

**: హరీష్ శంకర్**



హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందిన ఉస్తాద్ భగత్ సింగ్ ఉగాది సందర్భంగా మార్చి 19న విడుదల కానుంది. హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హరీష్ శంకర్ మాట్లాడుతూ సినిమా ఆలస్యానికి పూర్తిగా తానే కారణమని తెలిపారు.

స్క్రిప్ట్ మార్పుల వల్ల ఆలస్యమైందని, అయితే నిర్మాతల సహకారంతో సినిమాను త్వరగా పూర్తి చేశామని చెప్పారు. తాను కష్టాల్లో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ ధైర్యం చెప్పారని అన్నారు. ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందించగా, హీరోయిన్‌గా శ్రీలీల నటిస్తున్నారు. "ఈసారి ఉస్తాద్ ఉగాది" అంటూ ప్రేక్షకులను థియేటర్లకు రావాలని కోరారు.

## 'ఉస్తాద్ భగత్‌సింగ్'తో నాకు భరోసా వచ్చింది: పవన్ కళ్యాణ్



పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ ఈ నెల 19న విడుదల కానుంది.హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడారు.ఉప ముఖ్యమంత్రిగా బిజీగా ఉన్నప్పటికీ సరైన ప్లానింగ్ ఉంటే సినిమాలు చేయవచ్చని ఈ సినిమా తనకు భరోసా ఇచ్చిందన్నారు.దర్శకుడు హరీష్ శంకర్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు.కేవలం 40--45 రోజుల్లోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేశామని తెలిపారు.సినిమా తనకు అన్నం పెట్టిందని, ప్రజలకు సేవ చేసే గుర్తింపును ఇచ్చిందన్నారు.తనకు హీరో అంటే ఇప్పటికీ చిరంజీవినే అని పేర్కొన్నారు.ఈ చిత్రంలో రాతీవవశ్రీవవశ్రీఖ కీలక పాత్రలో నటించింది.సంగీత దర్శకుడు రా. తమన్ నేపథ్య సంగీతం అందించారు.సినిమాపై ప్రేక్షకుల తీర్పు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానన్నారు.

## నాగార్జున కాల్ చేస్తే.. కల్యాణి నటించలేదని చెప్పా

**: ప్రియదర్శన్**



ప్రియదర్శన్ తన కుమార్తె కళ్యాణి ప్రియదర్శన్ సినిమాల్లోకి రావడం యాదృచ్ఛికమని చెప్పారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆమెకు మొదట నటనపై ఆసక్తి లేకుండా ఆర్కిటెక్ట్ కావాలన్నదే లక్ష్యమని తెలిపారు.

అయితే ఒక రోజు నాగార్జున అక్కినేని ఫోన్ చేసి హలో! సినిమాలో హీరోయిన్‌గా కల్యాణిని తీసుకోవాలని చెప్పారని వెల్లడించారు. నటన రాదని తాను చెప్పినా, ఒకసారి ప్రయత్నిస్తానని కల్యాణి ముందుకొచ్చిందన్నారు. ప్రారంభంలో భాష సమస్యలు ఎదురైనా కష్టపడి నేర్చుకుని ఈ స్థాయికి చేరుకోవడం గర్వంగా ఉందని ప్రియదర్శన్ పేర్కొన్నారు.



## 'సుయోధన' టీజర్ విడుదల..



ప్రియాదర్షి , సాయి కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన సుయోధన చిత్ర టీజర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా విడుదల చేశారు. ప్రజ్వల లైన్ క్రియేషన్స్ బ్యానర్‌పై వై.ఎస్.మాధవ్ రెడ్డి దర్శకత్వంలో బోసుబాబు నిడుమోలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ఈ సందర్భంగా చిత్రబృందం మాట్లాడుతూ, ఇది సైకాలజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన సినిమా అని తెలిపారు. దృషిక చందర్ హీరోయిన్‌గా నటించగా, సీనియర్ నటి ప్రేమ కీలక పాత్ర పోషించారు. కథ, నటీనటుల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్రబృందం ఆశాభావం వ్యక్తం చేసింది.




## అమెజాన్ ప్రైమ్‌లో 'కపుల్ ఫ్రెండ్లీ'కి మంచి స్పందన

సంతోష్ శోభన్ , మానస వారణాసి జంటగా నటించిన కపుల్ ఫ్రెండ్లీ చిత్రం ఓటీటీలోనూ మంచి స్పందన పొందుతోంది. ఇటీవల అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్ ప్రారంభమైన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి ఆదరణ లభిస్తోంది.

యూవీ క్రియేషన్స్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రం థియేటర్లలో మంచి వసూళ్లు సాధించగా, ఇప్పుడు ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సినిమాను చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే ప్రభాస్ కూడా సినిమా బాగుందని సోషల్ మీడియాలో అభినందించడంతో మూవీకి మరింత ప్రచారం లభించింది.

ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు.